క్లుప్తంగా

కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

టేక్మాల్(మెదక్): మండలంలోని తంప్లూర్ గ్రామంలో ఐకేపీ డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ సర్వని సరోజ మల్లేశం శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సంగయ్య, ఉప సర్పంచ్ ఖలీల్, ఎంపీటీసీ భూడాల భూమయ్య, ఏపీఎం రామకృష్ణ, నాయకులు మల్లేశం, తుకారాం గౌడ్, సర్వాణి సంగమేశ్, సయ్యద్ రజాక్, వార్డు మెంబర్లు సర్వాణి లక్ష్మయ్య, నాయికోటి సాయిలు, ఐకేపీ సీసీ స్వరూప సీఏలు లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు సంరక్షించాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శశిప్రభ

చిలప్‌చెడ్(నర్సాపూర్): నర్సరీ మొక్కలను సంరక్షిస్తూ, వర్షకాలం నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. శుక్రవారం ఆమె మండల కేంద్రం చిలప్‌చెడ్ నర్సరీని పరిశీలించారు.

క్రీడా పోటీలకు ఏర్పాట్లు



గోమారంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

శివ్వంపేట(నర్సాపూర్): ఈ నెల15, 16, 17 తేదీల్లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు. గోమారం ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజుల పాటు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, పరుగు పందెం నిర్వహిస్తామని ఆసక్తి గల క్రీడాకారులు టీం వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏర్పాట్లపై శుక్రవారం గోమారంలో మైదానం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, పీడీలు ఉన్నారు.

వీఆర్ఏల నిరసన




నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్ఏలు

శివ్వంపేట(నర్సాపూర్): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మెకాలంలో ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు బాలయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

ఉద్యోగులను ఓపీఎస్‌లోకి మార్చాలి

నర్సాపూర్: ప్రభుత్వ ఉద్యోగులను సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి మార్చాలని పీఆర్‌టీయూ నర్సాపూర్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ శుక్రవారం కోరారు. శుక్రవారం ఉదయం మండలంలోని రెడ్డిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పిల్లుట్ల ప్రభుత్వ పాఠశాల హెడ్మాష్టరు రవీందర్‌తో పాటు అతని భార్య అమృత మృతి చెందారని ఆయన వివరిస్తూ వారి మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. హెడ్మాష్టరు దంపతులు చనిపోవడంతో పిల్లలు అనాథలుగా మారారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సీపీఎస్ విధానం అమలు చేస్తున్నందున ఉద్యోగులు మరణిస్తే ఆర్థిక సాయం అందడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు.

పద్మశాలి మండల కన్వీనర్‌గా భిక్షపతి



నియామక పత్రం అందిస్తున్న జయరాములు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పద్మశాలి సంఘం కన్వీనర్‌గా భిక్షపతి నియమితులైన్నారు. అందుకు సంబంధించి నియామకపత్రాన్ని జిల్లా పద్మశాలి అధ్యక్షుడు మ్యాకల జయరాములు శుక్రవారం అందజేశారు. ఉపాధ్యక్షుడిగా సిలివేరి విరేశం, ప్రధాన కార్యదర్శిగా మురళి నియమితులైన్నారు. శ్రీనివాస్, హరీశ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

ఫలితమిస్తున్న పల్లె దవాఖానా

- ఉమ్మడి మండలంలో 14 సబ్‌సెంటర్లలో పల్లె దవాఖానాలు
- గ్రామాల్లోనే బీపీ, షుగర్ పరీక్షలు, మందుల పంపిణీ
- అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు



భుజిరంపేటలో పల్లె దవాఖానాకు వచ్చిన రోగులు

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లోనే ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేయడంతో పాటు మందులు అందుబాటులో ఉండగా ప్రాథమిక చికిత్స అందుతుంది. దీంతో పల్లె దవాఖానాలు (హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్)లు ఫలితమిస్తున్నాయి. గతంలో గ్రామాలుగా ఉన్న సబ్‌సెంటర్లను ప్రభుత్వం పల్లె దవాఖానాలుగా మార్చిన ప్రభుత్వం అందుకు తగ్గట్టుగానే ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్)లను నియమించింది. దీంతో గ్రామాల్లో అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్నారు. దీంతో ప్రజలకు మేలు జరుగుతుంది.

ఉమ్మడి మండలంలో 14 పల్లె దవాఖానాలు..

- ఉమ్మడి కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలంలో కేవలం ఒకే ఒక్క పీహెచ్‌సీ (ప్రస్తుతం సీహెచ్‌సీ) ఉంది.
- గతంలో చిలప్‌చెడ్‌లో పీహెచ్‌సీ మంజూరు చేయాలని ప్రజలు కోరినా.. మండలం ఏర్పడినా ఇంతవరకు మంజూరుకు నోచుకోలేదు.
- ఉమ్మడి కౌడిపల్లి మండలంలో గతంలో 14సబ్‌సెంటర్లు ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఇటీవల పల్లె దవాఖానలు ఏర్పాటు చేసింది.
- 12 పల్లె దవాఖానాల్లో ఎంఎల్‌హెచ్‌పీలను నియమించింది. వీరు అక్కడ అందుబాటులో ఉండి ప్రజలు వైద్యసేవలు అందిస్తున్నారు. పీహెచ్‌సీకి దగ్గరగా ఉన్న మరో రెండింటిలో నియమించలేదు. ఏఎన్‌ఎంలు వైద్యం అందిస్తున్నారు.
- ఇందులో భాగంగా తునికి, తిమ్మాపూర్, చిలప్‌చెడ్‌ల్లో బీఏఎంఎస్ (బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జన్) నియామకం కాగా మిగతా సెంటర్‌ల్లో బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన వారు ఎంఎల్‌హెచ్‌పీలు నియామకమయ్యాయి.
- పల్లె దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం ఒక్కోదానికి రూ. 20లక్షలు మంజూరు చేసింది. దీంతో పాటు గతంలో ఉన్న సబ్‌సెంటర్ల మరమ్మతులు చేయించింది.
- మండలంలోని రాయిలాపూర్, మహ్మద్‌నగర్, గ్రామాల్లో పల్లె దవాఖానా భవనాలు నిర్మాణం పూర్తయ్యాయి. తునికిలో అసంపూర్తిగా ఉన్న సబ్‌సెంటర్‌కు నిధులు మంజూరు కావడంతో నిర్మాణం పూర్తికాగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.
- కౌడిపల్లిలో పనులు పూర్తి అయ్యే స్థాయిలో ఉండగా, చిట్కుల్, చిలిప్‌చెడ్, ఫైజాబాద్‌లో స్లాబ్ లేవల్‌కు వచ్చాయి.
- భుజిరంపేటలో మాత్రం ఇంకా పనులు ప్రారంభం కాలేదు.
- గతంలో కొన్ని సబ్‌సెంటర్ల భవనాలు నిర్మాణమైన వెల్మకన్న, తిమ్మాపూర్, కంచన్‌పల్లి తదితర గ్రామాల్లో వాటినే పల్లె దవాఖానాలుగా కొనసాగిస్తున్నారు.

గ్రామాల్లోనే బీపీ, షుగర్ పరీక్షలు

- పల్లె దవాఖానాల్లో ఎంఎల్‌హెచ్‌పీ అందుబాటులో ఉంటున్నారు.
- ఉదయం 9నుంచి సాయంత్రం వరకు పల్లె దవాఖానాలో ఉండి ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తున్నారు. అత్యవసరం ఉంటే సీహెచ్‌సీకి రెఫర్ చేస్తున్నారు.
- మండలంలో 18 మంది ఏఎన్‌ఎంలు ఉన్నారు. ఇందులో ఫస్ట్ ఏఎన్‌ఎంల 8మంది, 10 రెండో ఏఎన్‌ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీళ్ల పీహెచ్‌సీతో పాటు పల్లె దవాఖానాలో కూడా అందుబాటులో ఉంటారు.
- పల్లె దవాఖానాలో రోగులకు ఎంఎల్‌హెచ్‌పీలు సాధారణ చికిత్సలతో పాలు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జ్వరం, జలుబు, దగ్గు ఇతర ప్రథమ చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయనున్నారు.
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు బీపీ, షుగర్ మందులు గ్రామాల్లోనే అందుబాటులో ఉండనున్నాయి.
- ఒక్కో కేంద్రంలో రోజు 25 నుంచి 35 మంది వరకు ఓపీ నిర్వహించి మందులు ఇస్తున్నారు.
- త్వరలో గ్లూకోజ్ సైతం పెట్టే ఏర్పాట్లను ప్రభుత్వం చేయనుంది.
- ప్రస్తుతం బీఏఎంఎస్ చేసిన ఎంఎల్‌హెచ్‌పీ తునికి శ్రీలక్ష్మి, తిమ్మాపూర్ ఇందిర, చిలప్‌చెడ్ సృజన కంటి వెలుగు వైద్యశిబిరంలో విధులు నిర్వర్తిస్తున్నారు.

12 మంది నియామకం



ఉమ్మడి మండలంలో వివిధ పల్లె దవాఖానాల్లో 12 మంది ఎంఎల్‌హెచ్‌పీ విధుల్లో చేరారు. ముగ్గురు వైద్యులు కంటి వెలుగు వైద్యశిబిరంలో ఉండగా, మిగతా వారు గ్రామాల్లోని పల్లె దవాఖానాలో ప్రతీరోజు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతీరోజు 25 నుంచి 35 మందికి ఓపీ చూస్తు మందులు పంపిణీ చేస్తున్నారు.

– శ్రీకాంత్ మండల వైద్యాధికారి కౌడిపల్లి

నిత్యం విధులు..



భుజిరంపేట గ్రామంలోని పల్లె దవాఖానాలో ప్రతీరోజు విధులు నిర్వర్తిస్తున్నాం. భుజిరంపేట, వెంకటాపూర్(బి)తో పాటు చుట్టు ఉన్న గిరిజన తండాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం వస్తున్నారు. ప్రతీరోజు 25 నుంచి 35 మంది వరకు రోగులు వస్తుండటంతో ఓపీ చూస్తు మందులు పంపిణీ చేస్తున్నాం.

– రవళి, ఎంఎల్‌హెచ్‌పీ భుజిరంపేట పల్లె దవాఖాన

త్వరలో ప్రారంభం



రాయిలాపూర్ గ్రామానికి పల్లె దవాఖానా మంజూరు కాగా భవనం కోసం ప్రభుత్వం రూ.20లక్షలు మంజూరు చేసింది. దీంతో నిర్మాణ పనులు పూర్తయ్యాయి. త్వరలో నూతన భవనాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం.

– కురుమ శేఖులు, సర్పంచ్ రాయిలాపూర్

కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన



ఆందోళన చేస్తున్న రైతులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని కొంతన్‌పల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల శుక్రవారం ఆందోళన చేశారు. ధాన్యం తూకం వేసి, బస్తాలు నింపి 5 రోజుల అవుతున్నా.. రైస్‌మిల్స్‌కు తరలించడం లేదని రైతులు వాపోయారు. ధాన్యం తరలింపుకు లారీలు రావడంలేదని, ట్రాక్టర్ వాళ్లు సంచికి రూ.20 కిరాయి, రూ.15 హమాలీ అడుగుతున్నారని ఆరోపించారు. తమ సమస్యల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వానకు తడుస్తూ ధాన్యం మొలకెత్తుతున్నాయన్నారు.

లారీలు ఏర్పాటు చేస్తున్నాం

ధాన్యం తరలింపుకు ట్రాక్టర్ల కొరత ఉందని లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని రైస్‌మిల్స్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పీఏసీఎస్ సీఈఓ మధు అన్నారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్షలో అఖిలపక్ష నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు 47వ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలకు యువజన సంఘాలు, కుల సంఘాలు, వ్యాపార సంఘాల ప్రతినిధులు తమ మద్దతు ప్రకటించాయి. డివిజన్ మంజూరయ్యే వరకు తాము దీక్షలు విరమించమని, ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు ప్రకటించారు.

హెచ్‌ఎంకు నివాళి



హెచ్‌ఎం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పిల్లుట్ల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రవీందర్‌నాయక్ దంపతులు శ్రుకవారం రెడ్డిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 4 ఏళ్ల నుంచి పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న రవీందర్‌నాయక్ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు కీలక పాత్ర పోషించారు. హెచ్‌ఎం మృతితో పాఠశాల వద్దకు విద్యార్థులు చేరుకొని రోదించారు. ఆయన చిత్రపటానికి ఎంఈఓ బుచ్చనాయక్, వివిధ ఉపాధ్యాయ సంఘల నాయకులు, సర్పంచ్ రవి, విద్యాకమిటీ చైర్మన్ వెంకటేశ్, మహేశ్‌గౌడ్, బాలయ్య, విద్యార్థులు, తదితరులు నివాళులర్పించారు.

రహీంగూడ తండాలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని రహీంగూడ తండాలో విషాదచాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు నునావత్ రవి, అతడి భార్య అమృతలు మృతి చెందాడు. మృతులు రవి, అమృత దంపతులకు 10 ఏళ్ల కూతురు కృష్ణప్రియ, 7 ఏళ్ల కూమారుడు సాయిలతో పాటు, రవి తల్లితండ్రులు రంజ్యా, కౌరిబాయి ఉన్నారు.

మెదక్ పట్టణ సీఐగా వెంకటేశం



బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటేశం

మెదక్‌మున్సిపాలిటీ: పట్టణ సీఐగా బి.వెంకటేశం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సంజయ్ సిద్దిపేటకు బదిలీ కాగా ఆయన స్థానంలో వెంకటేశం హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ పనిచేసిన సంజయ్ కొద్దిరోజులకే బదిలీ కావడం గమనార్హం.

సంక్షిప్త వార్తలు

◆ అంబలి పంపిణీ

నర్సాపూర్: తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నర్సాపూర్ మాజీ వార్డు సభ్యుడు నాగరాజుగౌడ్ అంబలి పంపిణీ చేస్తున్నారు. తన తల్లిదండ్రులు కమలమ్మ, వెంకటస్వామిగౌడ్‌ల జ్ఞాపకార్థం నర్సాపూర్ మెయిన్‌రోడ్డుపై సంతకు వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు అంబలి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

◆ గ్రామ స్వచ్ఛతకు పాటుపడాలి

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామ స్వచ్ఛతకు అందరం కలిసికట్టుగా పాడుపడాలని సర్పంచ్ రావెల్లి పార్వతీ మల్లేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామాయపల్లి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఇన్‌చార్జ్ కార్యదర్శి రూపగౌడ్ మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి మండల కేంద్రంలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీల్లో యువకులు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేశ్, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ ఆర్థిక సాయం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గూడూర్ గ్రామానికి చెందిన గొల్ల బాలయ్య గుండెపోటుతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శుక్రవారం పరామర్శించి, రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. పర్కిబండ గ్రామానికి చెందిన వడ్ల మంగమ్మ కూతురు పెళ్లికి రూ. 10 వేలు ఆర్థికసాయం ఇచ్చారు. కార్యక్రమంలో పోచ్‌గౌడ్, వెంకటేశ్, ఖాదీర్, యాదగిరి తదితరులు ఉన్నారు.

◆ 15 నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు

చిన్నశంకరంపేట(మెదక్): మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడాపోటీల్లో వాలీబాల్, కోకో, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. 15 ఏళ్ల నుంచి 36 ఏళ్ల వయస్సు వారు ఈ క్రీడాపోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ క్రీడాపోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి క్రీడాపోటీలకు పంపనున్నట్లు తెలిపారు. క్రీడాపోటీల్లో పాల్గొనే వారు 15 ఉదయం 8:30 గంటల వరకు జెడ్పీపాఠశాలలో అందుబాటులో ఉండాలని కోరారు.

◆ మినీ గురుకులంలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని గిరిజన బాలికల మినీ గురుకులంలో 2023 – 24 సంవత్సరానికి ఒకటవ తరగతిలో ఖాళీగా ఉన్న 16 సీట్లు భర్తీ చేయడం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్రవంతి చెప్పారు. కౌడిపల్లి మండలానికి చెందిన గిరిజన బాలికలకు మాత్రమే అవకాశం ఉందన్నారు. 5 ఏళ్ల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఈనెల 18 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 19న జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిన విద్యార్థినులను ఎంపిక చేస్తామన్నారు.

◆ జూనియర్ అసిస్టెంట్లకు అదనపు బాధ్యతలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉన్న విషయం విధితమే. వారి సమ్మె కారణంగా గ్రామాల్లో, గ్రామ పంచాయతీల్లో పనులకు అంతరాయం ఏర్పడింది. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జూనియర్ అసిస్టెంట్లకు అదనపు బాధ్యతలు అప్పగించామని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూనియర్ అసిస్టెంట్‌లు అయిన మోహన్ నాయక్‌కు గౌతాపూర్, గన్యాతండా, బద్యా తండా, టోప్యా తండాలు, రమేశ్‌కు చిలప్‌చెడ్, చండూర్, చిట్కుల్, గుజిరితండాలు, భూమయ్యకు ఫైజాబాద్, గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్లు, భిక్షపతికి అంతారం, సామ్లాతండా, జగ్గంపేట, రహీంగూడ తండాలు, జగన్‌కు సోమక్కపేట్, రాందాస్‌గూడ, శీలాంపల్లి గ్రామాల్లో అదనంగా విధులు కేటాయించినట్లు తెలిపారు.

◆ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, సర్పంచ్ మనోహర అన్నారు. శుక్రవారం వారు మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీటీసీ మల్లమ్మ, వైద్యారోగ్య సిబ్బంది సుజన, రాధాకృష్ణ, ఏఎన్‌ఎంలు పెంటమ్మ, శ్రీలత, ఆశ వర్కర్లు , నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఇతర నాయకులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాజీపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం ఘనంగా విగ్రహాన్ని, ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, యంత్ర ప్రతిష్ఠ కలాన్యాసం, ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు, అమ్మవారి శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం జోగుఎత్తుట, అమ్మవారి ఊరేగింపు ఉంటుంది. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, జెడ్పీటీసీ బాబియ నాయక్, సర్పంచ్ హేమలత, సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, యాదగిరి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదల కోసమే ప్రభుత్వ పథకాలు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): పేదల కోసమే ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అందిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో మాడ్పెట్‌పల్లి గ్రామానికి చెందిన కె.నాగభూషణంకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1 లక్షా 50 వేల ఎల్‌ఓసీ చెక్కును, కొత్తాపేటకు చెందిన సాయిలుకు రూ.26 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళీపంతులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్తు, నాయకులు అమర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రుడి రథోత్సవం



టేక్మాల్(మెదక్): రథానికి పూజ చేస్తున్న భక్తులు



పెద్దశంకరంపేట(మెదక్): మక్తలక్ష్మాపూర్‌లో..

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గుట్టపై వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి రథోత్సవం వైభవంగా సాగింది. అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సతీమణి పద్మ, ఎంపీపీ చింత స్వప్న, టేక్మాల్ సర్పంచ్ నాయికోటి సుప్రజా, మాజీ సర్పంచ్ వరలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు భక్తుల వీరన్న హాజరై భద్రకాళీ సమేత వీరభద్రుడికి పూజలు నిర్వహించి, రథానికి పూజలు చేశారు. వచ్చిన అతిథులను గ్రామ సర్పంచ్ స్వరూప దశరథ్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్, వైస్ చైర్మన్ ఈశ్వరప్ప సన్మానించారు. నూతన రథ నిర్మాణం చేసిన వడ్రంగి గోపాల్‌ను అందరు అభినందించి సన్మానించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ఎడ్లబండ్ల ఊరేగింపు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని మక్తలక్ష్మాపూర్‌లో మానిక్‌ప్రభు ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణ చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఇరుముడి ధరించిన హనుమాన్ దీక్ష స్వాములు



కౌడిపల్లి(నర్సాపూర్): ఆలయంలో పూజలు చేస్తున్న హనుమాన్ స్వాములు



నిజాంపేట(మెదక్): కల్వకుంటలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో దీక్ష చేపట్టిన హనుమాన్ స్వాములు ఇరుముడి ధరించి విజయవాడ తరలివెళ్లారు. మండలంలోని తునికి గ్రామానికి చెందిన 28మంది హనుమాన్ స్వాములు శుక్రవారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురుస్వామి యాదాగౌడ్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి ధరించారు. అనంతరం విజయవాడలోని ఆంజనేయ స్వామి ఆలయానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు శేఖర్, కిరణ్‌గుప్తా, కృష్ణ, రవిప్రసాద్, గురు, కన్నే స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన స్వాములు అంజనేయస్వామి మాల విరమణ కోసం కొండగట్టుకు బయలుదేరారు. కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు పీఏసీఎస్ చైర్మన్ కొండల్‌రెడ్డి, గురుస్వామి మహేందర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, నరేశ్, రంజిత్, రమేశ్, ప్రవీణ్‌రెడ్డి, దక్షిణ్ రెడ్డి, లక్ష్మణ్, కార్తీక్, కరుణాకర్, రాజు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో పూజలు



పెద్దమ్మను దర్శించుకుంటున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి పెద్దమ్మ ఆలయ పదో వార్షికోత్సవాల్లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో పాటు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొని అమ్మవారిని దర్శించున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీజ్ఞానేశ్వర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంగళరావు, బాలచందర్, నాయకులు బోయిని భూషణం, అంచనూరి రాజేశ్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పిల్లలు లేని అంగన్‌వాడీ కేంద్రం



పిల్లలు లేని చేవెళ్ల అంగన్‌వాడీ కేంద్రం

అల్లాదుర్గం(మెదక్): అంగన్‌వాడీ కేంద్రాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. కేంద్రాల్లో ఉండాల్సిన పౌష్టికాహారం సరుకులు టీచర్ల ఇళ్లలోనే పెట్టుకుంటున్నారనే పలువురు ఆరోపిస్తున్నారు. చిన్నారులుకు, బాలింతలు, గర్భిణులకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం, గుడ్లు పక్కదారి పడుతున్నాయి.

- మండలంలోని చేవెళ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలే లేరని, కేంద్రం తెరచి సిబ్బంది వెళ్లిపోయినట్లు గ్రామస్తులు చెప్పారు.
- అల్లాదుర్గంలోనే ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఉంది. సిబ్బంది కొరతతో కేంద్రాలను తనిఖీ చేయడం లేదని తెలిసింది. అల్లాదుర్గం మండలంలో 48 అంగన్‌వాడీ కేంద్రాలుండగా పర్యవేక్షించేందుకు మండలానికి ఒకే ఒక్క అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఉన్నారు.
- కేంద్రాలు సక్రమంగా నడవడం లేదని, అక్రమాలపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రశ్నిస్తున్నా.. ఫలితం కనిపించడం లేదని వారంటున్నారు. టీచర్ల ఇళ్లపై తనిఖీలు చేస్తే అక్రమాలు బయటపడ్తాయని పలువురు చెబుతున్నారు. ఈ విషయంపై సూపర్‌వైజర్ నాగమణిని వివరణ కోరగా.. చెవేళ్ల అంగన్‌వాడీ టీచర్‌కు, ఆయాకు మెమో జారీ చేస్తామన్నారు. ఆయా ఒకరోజు వేతనం కట్ చేయనున్నట్లు తెలిపారు. సరుకులు ఇళ్లలో ఉంటే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.